# విద్యార్థినుల పోస్ట్‌కార్డ్ ఉద్యమం



4

కెరటం ( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# సేవల్లో శిఖరం...



- శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి
- అమ్మా నాన్న వెంకయ్య, సీతారావమ్మ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు
- సొంత ఊరికోసం శుద్ధ జలం..
- ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం
- మంత్రి పొంగులేటి చేతుల మీదుగా ప్రారంభం
- నేడు వాసన్ ఐ కేర్ ఖమ్మంలో ఉచిత కంటి పరీక్షలకు ఏర్పాట్లు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉండి... లక్షలాది రూపాయల సాయం అందిస్తూ... సేవల్లో ఎవరెస్టు శిఖరంలా పేరు తెచ్చుకున్న ప్రముఖ దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి తాజాగా మరో రెండు బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మరోసారి తన దాతృత్వాన్ని మిగతా 2లో..

# కల్యాణం కమనీయం

- కన్నులపండువగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కల్యాణం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి తుమ్మల
- వివిధ మండలాల నుండి పదివేల మంది భక్తులు హాజరు
- పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు... కణతాల నరసింహా రావు.... ఆలయ నిర్వాహకులు



3

# సమ్మక్క- సారక్క వనదేవతలను దర్శించుకున్న జిల్లా కలెక్టర్



5

# తల తాకట్టు పెట్టైనా...! ఇరవై లక్షల ఇళ్లు కట్టిస్తాం...!!

- రాబోయే నాలుగేళ్లలో ఆ లక్ష్యాన్ని చేరుకుంటాం
- తెలంగాణ మంత్రి పొంగులేటి
- మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు



5

## కొత్తూరి వారి వివాహ వేడుకలుకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం బృందం



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం సింగరేణి మండలం మాణిక్యరం గ్రామానికి చెందిన విలేకరి కొత్తూరి శ్రీనివాస్-రాధ గార్ల కుమార్తె. వధువు.లావణ్య లహరి వరుడు రాకేష్ వివాహ మహోత్సవం కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు. రాష్ట్ర కమిటీ సభ్యులు పోలేపల్లి సోమయ్య. జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మెరుగు సత్యనారాయణ. మండల కార్యదర్శి కే నరేంద్ర రేగళ్ల మంగయ్య కేశగానిఉపేందర్ ఐద్వామహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ బండి పద్మ కొండబోయిన ఉమావతి టీఎస్ యుటిఎఫ్ నాయకులు వీరబాబు సొసైటీ డైరెక్టర్ కొత్తూరు రామారావు కాటేపల్లి నవీన్. తుళ్లూరి వెంకటేశ్వర్లు. నర్సింగ్ శ్రీనివాసరావు. అడపా పుల్లారావు. భూక్య రంగారావు. చాగంటి వెంకటేశ్వర్లు.కురసం సత్యనారాయణ తదితరులు ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## మట్టూరి భద్రయ్య, సీతారత్నమ్మ కు నివాళు



**కల్లూరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా కల్లూరు మండలం లింగాల గ్రామంలో ఇటీవల సిపిఎం జిల్లా నాయకులు మట్టూరి భద్రయ్య, మట్టూరి సీతారత్నం మరణించగా గురువారం వారి పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరై, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరావు తదితరులు ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, కట్టా కృష్ణార్జున మరియు తదితరులు పాల్గొన్నారు.

## లలిత ఆశయ సాధనకై కృషి చేయాలి: సీపీఎం



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

మండలంలోని పెద్దతండా గ్రామానికి చెందిన సీపీఎం మహిళా నాయకురాలు మూడ్ లలిత ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దతండా గ్రామంలో మూడ్ లలిత ఐదో వర్ధంతిని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. పార్టీ పట్ల చాలా నిబద్ధతగా ఉండే లలితను రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు రావడం బాధాకరమన్నారు.ఎన్ని కష్టాలు, నష్టాలు, ఇబ్బందులు ఎదురైన అన్నిటిని తట్టుకొని తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వీర వనిత లలిత అన్నారు.వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందంటారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నందిగామ కృష్ణ, మోరబోయిన పుల్లయ్య, ఏటుకూరి ప్రసాదరావు, కస్థల ఆంటోనీ,కుమ్మరి కుంట్ల శ్రీనివాసరావు, నూకల బాలరాజు,నందిపాటి లక్ష్మయ్య, లలిత భర్త మూడ్ మంగిలాల్, కుమారులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేవల్లో శిఖరం...

(మొదటిపేజీ తరువాయి..)

చాటుకున్నారు. నాడు భద్రాచలం గోదావరి వరదల్లో చిక్కుకుపోయిన వేలాదిమందికి లారీలలో నిత్యవసరాలు, దుస్తులు, దుప్పట్లు, వంట పాత్రలు, టన్నులకొద్దీ బియ్యం, లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పంపిణీ చేసి భద్రాచలం పరిసర గిరిజన గూడెం ప్రజలకు కొండంత అండగా నిలిచిన వత్సవాయి రవి... అనంతరం తన పుట్టినరోజు కానుకగా ఖమ్మం లోని డాక్టర్ అన్నం సేవా ఫౌండేషన్‌కు నిత్యావసరాలు పంపిణీ చేసి మతి తప్పిన మానసిక రోగులకు తనవంతుగా సాయం చేశారు. తాజాగా మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా ఆయన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో సహా అందరి మన్ననలు అందుకుంటున్నారు. అందులో ఒకటి తన సొంత గ్రామంలో శుద్ధ జలం అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టగా... రెండోది సొంత ఉద్యోగుల కంటిపాపలను కాపాడేందుకు ప్రఖ్యాత వాసన్ ఐ కేర్ సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థగా పేరున్న శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి తనను ఓలలాడించిన ఊరి రుణం తీర్చుకునేందుకు ఆయన తపించారు. సొంత ఊరి జనం మన్ననలు పొందేందుకు ఏదో ఒకటి చేయాలని ఆరాటపడ్డారు. ఆ ప్రయత్నంలో భాగంగానే ఉచితంగా మినరల్ వాటర్ తాగేందుకు ఆ గ్రామ ప్రజలకు అవకాశం దక్కింది. ఆ తపనకు మారు పేరు శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అయితే.. ఉచితంగా మినరల్



వాటర్ తాగే అదృష్టం ఆయన సొంత ఊరు కొనవనమాల ఊరి ప్రజలకు దక్కింది. "ఇంతింతై వటుడంతై" అన్నట్లు సాధారణ స్థితి నుంచి అసాధారణ స్థాయికి ఎదిగి రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త వరవడి సృష్టించిన శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి తన సొంత గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ఉచితంగా మినరల్ వాటర్ ప్లాంట్ నెలకొల్పారు. ఈ ప్లాంట్ ను గురువారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. నూటికి 98 శాతం వ్యాధులు నీటి ద్వారానే సంక్రమిస్తున్న ఈ రోజుల్లో తన సొంత ఊరి ప్రజలకు ఉచితంగా స్వచ్ఛమైన మినరల్ వాటర్ ను అందించడం హర్షదాయకమని వత్సవాయి రవి సేవా భావాన్ని ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. తన తల్లిదండ్రులు వత్సవాయి వెంకయ్య, సీతారావమ్మ జ్ఞాపకార్థం తాను తొలిసారిగా ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వత్సవాయి రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాంధాసు నాయక్, బొర్రా రాజశేఖర్, కొణిజరల మాజీ ఎంపీపీ గోసు మధు, శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఇంచార్జ్ పోగుల రవి కుమార్,డైరెక్టర్స్ షేక్ తాజుద్దీన్, కాసాని శ్రీశైలం, గాలి నారాయణ, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు..**

తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రారంభించిన సేవా భావానికి కొనసాగింపుగా శుక్రవారం వాసన్ ఐ కేర్ ఆసుపత్రి సహకారంతో ఖమ్మంలో ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వత్సవాయి రవి స్పష్టం చేశారు. అధిక సంఖ్యలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# మల్లీడి నర్సయ్యకు మాజీ ఎంపీ నామ నివాళులు







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నాయకులు, కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామ వాస్తవ్యులు మల్లీడి వెంకటేశ్వరరావు (వెంకన్న) తండ్రి నర్సయ్య ఇటీవల మరణించిన విషయం విధితమే కాగా ఆయన దశ దిన కర్మ గురువారం నాడు చేగొమ్మ గ్రామంలోని వారి స్వగృహం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మల్లీడి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని నర్సయ్య చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం మల్లీడి వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, కూసుమంచి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, ఖమ్మం రూరల్ మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, కూసుమంచి మండల మాజీ సర్పంచ్ లు కొండపల్లి వెంకటేశ్వర్లు, బిక్యా నాయక్, కిషన్ నాయక్, శ్రీను నాయక్ ల తో పాటు బానోతు బాలకృష్ణ, తంగెళ్ల బుచ్చిబాబు, వైరా రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, కోటేశ్వర రావు, మహిళా నాయకురాలు అలివేలమ్మ, నామ సేవ సమితి సభ్యులు తాళ్లూరి హరీష్, రేగళ్ళ కృష్ణ ప్రసాద్ (కేపి), కంచర్ల నాగేశ్వరరావు, సింగవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణం కమనీయం...

- కన్నులపండువగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కల్యాణం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి తుమ్మల
- వివిధ మండలాల నుండి పదివేల మంది భక్తులు హాజరు
- పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు... కణతాల నరసింహారావు.... ఆలయ నిర్వాహకులు





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణా పెనుగంచిప్రోలుగా ప్రఖ్యాతి గాంచిన దంసలాపురం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవం, దేవస్థాన వ్యవస్థాపకులు కీ"శే" కణతాల అచ్చయ్య స్వామి కుమారుడు అమ్మవారి సేవకులు, కణతాల నరసింహారావు ఆధ్వర్యంలో అత్యంత రమణీయంగా, కనుల పండువగా జరిగింది . ఈ కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథి గా విచ్చేసి ,శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ని దర్శించుకున్నారు, తుమ్మలతో పాటుగా రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని గారు, పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కార్పొరేటర్లు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ఖమ్మం నగరం, ముదిగొండ, చింతకాని, బోనకల్, రఘునాథపాలెం, కొణి జర్ల, వైరా, నేలకొండపల్లి, కూసుమంచి మండలాల నుండి సుమారు 10 వేల మంది భక్తులు హాజరైనారు, కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన భక్తులకు దాతల సహకారం తో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించటం



జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి పెనుగంచి ప్రోలు దేవస్థాన అర్చకులు పెనుగంచి ప్రోలు నుండి కళ్యాణపు తలంబ్రాలు తీసుకువచ్చి సమర్పించారు,కోదాడ పురోహితులు శ్రీ మహంకాళి రామప్ప శాస్త్రి గారు కల్యాణ తంతు నిర్వహించారు, ఈ యొక్క కార్యక్రమంలో కల్యాణ మండపాన్ని మేడ నరేందర్ రెడ్డి ఏర్పాటు చేశారు, స్థానిక 16 వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు దంపతులు దేవతా మూర్తుల పంచలోహ విగ్రహాలు చేయించి, అమ్మవారికి, స్వామి వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు,బందారు నర్సయ్య దంపతులు పట్టు వస్త్రాలు, పుస్తెలు,తలంబ్రాలు సమర్పించారు , శ్రీ బాలాజీ వెంకట రమణ ఫెర్టిలైజర్స్ వెదుళ్ల రఘు అన్నదాన కార్యక్రమానికి 7 క్వింటాళ్ల బియ్యం అందించారు, దంసలా పురం బీఆర్ఎస్ నాయకులు మందడపు ప్రసాదరెడ్డి ,జనసేన నాయకులు బందారు రామకృష్ణ అన్నదాన కిరాణా సామగ్రి అందించారు, ఈ కార్యక్రమంలో మందడపు మనోహర్, మందడపు బ్రహ్మారెడ్డి,పొన్నం పుల్లయ్య,బొమ్మిశెట్టి రమేష్,కత్తి నాగేశ్వరరావు, కేవల్ ఎన్ గౌడ్, వీరా గౌడ్,గుర్రం వీరన్న,అండెం సతీష్, వేణు, తదితరులు పాల్గొని అన్నదాన ప్రాంగణంలో వారి వారి సేవలను అందించారు...లోక కల్యాణం కోసం ప్రతియేడు జరిగే అమ్మవారి కళ్యాణ కార్యక్రమానికి ,అన్నదాన కార్యక్రమానికి,సహాయ సహకారాలు అందించిన భక్తులకు,దాతలకు, మీడియా మిత్రులకు,పోలీస్ వారికి,మున్సిపల్ సేవకులకు అందరికి ధన్యవాదాలు తెలుపుతూ ....శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సేవకులు కణతాల నరసింహారావు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలపై పెనుభారం మోపుతున్న మోడీ

- ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ...



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

పేదలపై పెనుభారం మోపుతూ మోడీ పెద్దలకు అండగా ఉంటున్నాడని ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ అన్నారు.మండలంలోని కస్నాతండా గ్రామంలో గురువారం వ్యవసాయ కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సరళ మాట్లాడారు.భీమా రంగంలో 100% విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం వల్ల ఎల్ఐసి తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు.మోడీ అజెండా పేదలను నిరుపేదలుగా చేయడమేనన్నారు.పేద ప్రజల నడ్డి విరిచి పారిశ్రామికవేత్తల జేబులు నింపుతున్నారని విమర్శించారు. బడ్జెట్ ను సవరించాలని ఉపాధి హామీ పథకానికి, విద్యా,వైద్యానికి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని కోరారు. బిజెపి అధికారం చేపట్టాక మహిళలపై దాడులు, హత్యలు,అత్యాచారాలు పెరిగిపోయాయని విమర్శించారు. దళిత, గిరిజనుల పట్ల బిజెపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తమ నిజస్వరూపాన్ని బయటపెడుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా లౌకిక శక్తులు ఏకమై బిజెపికి తగురీతిలో బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బండి పద్మ,మండల కార్యదర్శి పెండ్యాల సుమతి, సీపీఎం డివిజన్ నాయకులు భూక్యా నాగేశ్వరరావు,మండల కమిటీ సభ్యులు పొన్నం వెంకటరమణ,ఊరుబండి చంద్రయ్య, పొన్నం భాస్కరరావు, మార్తి ఉపేందర్,అవిరేణి నాగరాజు, కోటయ్య, గురవయ్య,భూక్యా సైదమ్మ,మార్తి శైలజ,నాగు బండి రవి తదితరులు పాల్గొన్నారు.

## మంచి కార్యక్రమాలతో సంఘానికి మరింత పేరు తేవాలి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కమ్మ మహాజన సంఘం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను విస్తృతపరచాలని, మంచి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సంఘానికి మరింత పేరు తేవాలని ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు లు పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం నూతన కమిటీ ఆదివారం వారిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం కమ్మ సంఘానికి దేశంలోనే మంచి పేరు ఉందని, సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టడం ద్వారా దానిని విశ్వ వ్యాప్తం చేయాలన్నారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండేలా సంఘం పనిచేయాలని చెప్పారు. సంఘానికి అనుబంధంగా ఉన్నా హాస్టల్ ను అభివృద్ధి పరచాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు సంఘ పెద్దలైన గరికపాటి వెంకటేశ్వరరావు, నెల్లూరి చంద్రయ్య, మిక్కిలినేని నరేందర్, మందడపు సుధాకర్, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల తదితరులను కలిశారు. ఈ సందర్భంగా వారు సంఘ నూతన కమిటీని అభినందించి, నూతన కమిటీ తీసుకోవాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మల, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, పోతినేని భూమేశ్వర్, తుమ్మలపల్లి నాగేశ్వరావు, కో ఆప్షన్ సభ్యులు బండి రవి కుమార్ పాల్గొన్నారు.

# ఉమ్మినేని రమేష్‌ను అరెస్ట్ చెయ్యాలి

- బాధితుడికి న్యాయం చేయాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్
- ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపిన అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్
- ఆర్మీ జవాన్ మనోజ్ పై దాడి చేసిన నిందితులపై అడిషనల్ డీసీపీకి ఫిర్యాదు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బోనకల్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బూదాల మనోజ్ పై మొన్న రాత్రి చింతకాని పోలీస్ స్టేషన్లో దాడి చేసిన ఘటనపై అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ ని బాధితుడితో కలిసి కేవీపీఎస్ జిల్లా బృందం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేవీపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ స్టేషన్ లోనే ఆర్మీ జవాన్ పై దాడి చేసి కులం పేరుతో దూషించిన గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్ మరియు చింతకానికి చెందిన లగడపాటి సాయిలను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ కి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అడిషనల్ డీసీపీ సానుకూలంగా స్పందించారు అని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని, బాధితుడికి న్యాయం చేస్తాం అని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా, ఇప్పటికే కేసులో ఉన్నటువంటి ఉమ్మినేని రమేష్ అనే వ్యక్తి గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన మరో దళిత యువకులైనటువంటి దారెల్లి వంశీ, ముత్తారపు నవీన్, నారపోగు హరీష్, ఆదూరి గోపిలను నాకు మద్దతుగా వీడియోలో చెప్పకపోతే చంపుతాం అని రమేష్ బెదిరిస్తున్నాడు అని చెప్పారు. ఉమ్మినేని రమేష్ ని అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతాం అని మనోహర్ హెచ్చరించారు. అరాచకవాది రమేష్ నుండి దళిత యువకులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, రామనాధం, బాధితుడు బూదాల మనోజ్‌లు ఉన్నారు.

# సంఘ ప్రతిష్టను మరింత పెంచండి:తుమ్మల





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సేవా కార్యక్రమంల ద్వారా సంఘ ప్రతిష్టను మరింత పెంచాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీని స్వర్ణ భారతి కల్యాణ మండపంలో గురువారం ఆయన ప్రత్యేకంగా కలిసి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో మంది పెద్దల సహకారంతో ఏర్పడిన ఈ సంఘం ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నదన్నారు. ఖమ్మ%శీ%లో నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటుచేసి యువతకు అవకాశాలపై శిక్షణ ఇవ్వాలని, రాజకీయాలకు అతీతంగా సంఘం పనిచేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నించే యువతకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండేలా నూతన కమిటీ పనిచేయాలని  కోరారు. ఈ సందర్భంగా తాము చేపట్టబోయే కార్యక్రమాలను కమిటీ సభ్యులు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్నాటి  రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి  నిర్మల, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, పోతినేని భూమేశ్వర్ రావు, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి,  నల్లమల ఆనంద్, నంబూరి ప్రసాద్, తుమ్మలపల్లి నాగేశ్వరావు, కమ్మ సంఘం మాజీ అధ్యక్షులు వేజెళ్ళ సురేష్, చేతన ఫౌండేషన్ అధినేత వెనెగళ్ల రవి కుమార్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా రైతు ప్రభుత్వం అంటే..?

- **రైతులకు రుణమాఫీ చేయాలి..**
- **మిర్చి కింటాకు రూ. 35వేలు చెల్లించాలి**
- **ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి**
- **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఆరుగలం కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేక అన్ని రకాల నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు రఘునాథపాలెం మండలం రాంఖ్యా తండాలో రైతుల,పార్టీ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్చి దిగుబడి రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని పండిన కాసింత పంటను  మార్కెట్ కు తీసుకొస్తే సరైన ధర నిర్ణయించకుండా జెండా పాటలు నిర్వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం మార్కెట్ కు రైతుల తీసుకొచ్చిన పంటలను



దళారీలు వ్యాపారులు సిండికేట్ గా మారి రైతన్న అన్ని రకాలుగా నష్టపెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కింటా మిర్చికి 35 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా జెండా పాటని 12 వేలకు మించి తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. రైతుల వద్ద నుంచి కమిషన్ కూడా అధికంగా దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు ఖమ్మం జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో మిర్చి సాగు చేస్తున్న నేపథ్యంలో ఈ జిల్లాకు  మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని మార్క్ఫెడ్ ద్వారా అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయనకు కోరారు  .భారత రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని కేంద్రం తీసుకొచ్చిన  ఈ వ్యవసాయ మార్కెటింగ్ విధానం కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని దీని స్థానం లో  రైతులు వినియోగదారులు ప్రయోజనాలు కాపాడే ఒక సమగ్రమైన మార్కెటింగ్ విధానాన్ని రైతు సంఘాలు నిపుణులు రాష్ట్ర ప్రభుత్వాలకు సంప్రదించి తీసుకురావాలని సూచించారు కేంద్రం తీసుకొస్తున్న కొత్త వ్యవసాయ మార్కెటింగ్ విధానం రైతుల హక్కులను ముప్పుగా మారుతుందని ఆయన రెండు లక్షల రుణమాఫీ అనేక వేలాది మంది రైతులకు ఇంకా అమలు కాలేదని దీంతో వారు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే రెండు లక్షల వరకు రైతులకు ఉన్న రుణాలను మాఫీ చేసేందుకు ప్రయత్నించాలని కోరారు ఈ సందర్భంగా అన్నారు చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి చేసిన ఉన్మాదులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన ప్రభుత్వానికి సూచించారు ఇందిరమ్మ ఇండ్లు 6 పథకాల అంశాలపై రీ సర్వే నిర్వహించి ఇందిరమ్మ కమిటీల ప్రమేయాన్ని లేకుండా నిజమైన అర్హులకు ఈ పథకాల అందించేందుకు ప్రయత్నం చేయాలని కోరారు ఈ సమావేశంలో పిఓడబ్లు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి మాస్ లైన్ మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు ధరావత్ లక్ష్మణ్ పాప రావు వెంకన్న ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల పోస్ట్‌కార్డ్ ఉద్యమం

- **స్కూటీ గ్యారంటీపై నిరసన**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మంలో పలు ప్రాంతాల్లో కాలేజ్ అమ్మాయిలు పోస్టకార్డ్ ఉద్యమాన్ని నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'స్కూటీ గ్యారంటీ' ఇప్పటి వరకు అమలు చేయలేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 18 ఏళ్లు పైబడిన యువతులకు ఉచిత స్కూటీ అందిస్తామని హామీ ఇచ్చింది. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13  నెలలు గడుస్తున్నా ఈ హామీపై ఎలాంటి ప్రకటన లేకపోవడంతో కాలేజ్ అమ్మాయిలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరసనలో భాగంగా



ప్రధాన పోస్టాఫీసులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద విద్యార్థినులు పోస్టకార్డులు పంపిస్తూ, తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే తమ హామీని అమలు చేయాలని, లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని విద్యార్థినులు హెచ్చరించారు. స్కూటీ గ్యారంటీ అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విద్యార్థినుల డిమాండ్ చేశారు.



# తల తాకట్టు పెట్టైనా...! ఇరవై లక్షల ఇళ్లు కట్టిస్తాం...!!

- రాబోయే నాలుగేళ్లలో ఆ లక్ష్యాన్ని చేరుకుంటాం
- తెలంగాణ మంత్రి పొంగులేటి
- మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు



**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

తల తాకట్టు పెట్టైనా రాబోవు నాలుగేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఇరవై లక్షల ఇళ్లు కట్టిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతీ పేదవానికి కట్టించి ఇవ్వడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కొణిజర్ల మండలం కొండవనమాలలో శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పుట్టిన ఊరుని కన్న తల్లితండ్రులను మరిచి పోతున్న ఈ రోజుల్లో తను పుట్టి పెరిగిన ఈ ఊరికి ఏదోక సాయం చేయాలనే తపనతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన వత్సవాయి రవిని, ఆయన శ్రేయోభిలాషి మాజీ ఎంపీపీ గోసు మధును అభినందించారు. వారిద్దరిని రామలక్ష్మణులుగా కీర్తించారు. రాబోవు మూడు నాలుగు రోజుల్లో సన్నాలకు బోనస్ పడుతుందని తెలిపారు. ఇప్పటి వరకు మూడు ఎకరాలు అన్న రైతులకు రైతు భరోసా అందిందని అంతకంటే ఎక్కువ ఎకరాలు అన్న వారికి త్వరలోనే పడుతుందని పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా ప్రతీ హామీని అనేక ఇబ్బందులు ఎదురైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కృషితో గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు అయ్యాయన్నారు. కులగణనలో పాల్గొనని వారి కోసం మరొక మారు కులగణన చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆ తర్వాతే స్థానిక ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే చర్యలు

- వైరా ఏసీపీ రహెమాన్



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఏసీపీ రహెమాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టా గ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించే విధంగా, ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారు అని తెలిపారు.ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్‌లను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. కాబట్టి, సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని సూచించారు.

# సమ్మక్క- సారక్క వనదేవతలను దర్శించుకున్న జిల్లా కలెక్టర్

- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం కాల్వొడ్డు మున్నేరు ప్రాంతం లో గల శ్రీశ్రీశ్రీ రేణక ఎల్లమ్మ దేవస్థానం లో పూజారి ఉప్పి స్వామి చౌదరి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సమ్మక్క- సారక్క మినీ జాతర మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . గద్ద పైకెక్కిన వన దేవతమూర్తులు సమ్మక్క- సారక్క లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ దర్శించుకుని అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు . సమ్మక్క సారక్క మినీ జాతరలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమము నిర్వహించారు . ఈ కార్యక్ర మాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు.సుమారు గా 3000 మంది భక్తులు పాల్గొని విజయ వంతం చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాళ్ళ%శీ% సతీష్ , మాటేటి రవి తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వచ్చిన అతిథులను శాలవల తో సత్కరించారు.



# శివ చరణ్ రెడ్డి ప్రమాణస్వీకారానికి తరలిరండి..



- యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ గా జక్కిడి ప్రమాణ స్వీకారం
- ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వేజెండ్ల సాయి కుమార్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఫిబ్రవరి 14 వ తారీకు ఉదయం 10 గంటలకి గాంధీ భవన్ నందు తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా సంజీవరెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు కోరారు . ఖమ్మం నుండి యువజన కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు , ఉప ముఖ్యమంత్రివర్యులు , పీసీసీ అధ్యక్షులు , మరియు మంత్రులు, ఎమ్మెల్యేలు , సీనియర్ నాయకులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.కావున ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వేజెండ్ల సాయి కుమార్ పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బోడెపూడి రాజా , ఖలీల్, క్రాంతికుమార్, నవాజ్, బాణావత్ కోటేష్, శ్రావణ్, ఆర్కే నాయుడు, ఇజ్జగాని సత్యం, కాటబత్తిని ఆర్కే, వీర బత్తుల, వీరారెడ్డి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.